# జాతీయాదాయం

1. ఓ సంవత్సర కాలంలో ఒక దేశంలో ఉత్పత్తి అయిన వస్తుసేవల విలువే?
జ. జాతీయాదాయం

2. వినియోగదారులు మానవ వనరుల నుంచి లేదా భౌతిక వనరుల నుంచి పొందే వస్తు సేవల సముదాయమే జాతీయాదాయం అని నిర్వచించింది?
జ. ఫిషర్

3. విదేశాల నుంచి వచ్చే ఆదాయంతో సహా ద్రవ్యరూపంలో లెక్కించడానికి వీలైన దేశంలోని ఆదాయాల సముదాయమే జాతీయ ఆదాయం అని నిర్వచించింది?
జ. పిగూ

4. ఓ సంవత్సర కాలంలో ఒక ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి అయిన అంత్య వస్తుసేవల ప్రవాహం ద్రవ్య రూప కొలమానమే?
జ. జాతీయాదాయం

5. జాతీయ ఆదాయం అంటే?
జ. ఓ దేశం ఆదాయం

6. ఓ సంవత్సర కాలంలో ఒక దేశంలో ఉత్పత్తి చేసిన అన్ని అంత్య వస్తుసేవల విలువ?
జ. స్థూల జాతీయోత్పత్తి

7. GNP అంటే?
జ. Gross National Product

8. GNP = C + I + G + (X - M)లో X - M అంటే?
జ. నికర విదేశీ ఆదాయం లేదా నికర విదేశీ పెట్టుబడి

9. స్థూల జాతీయోత్పత్తిలో దేనినుంచి లభించే ఆదాయం కూడా కలపాలి?
జ. విదేశీ వ్యాపారం

10. ఓ సంవత్సర కాలంలో ఒక దేశంలో ఉత్పత్తైన వస్తుసేవల ద్రవ్య రూపం మొత్తాన్ని ఏమంటారు?
జ. స్థూల దేశీయోత్పత్తి

11. GDP అంటే?
జ. Gross Domestic Product

12. స్థూల జాతీయోత్పత్తి వ్యక్తులకు ప్రాధాన్యమిస్తే, స్థూల దేశీయోత్పత్తి దేనికి ప్రాధాన్యమిస్తుంది?
జ. ప్రదేశానికి

13. వినియోగం, స్థూల దేశీయ పెట్టుబడి, ప్రభుత్వ వ్యయం, నికర విదేశీ ఆదాయం దేనిలో కలిసి ఉంటాయి?
జ. స్థూల జాతీయోత్పత్తి

14. వినియోగం, స్థూల దేశీయ పెట్టుబడి, ప్రభుత్వ వ్యయం మాత్రమే దేనిలో కలిసి ఉంటాయి?
జ. స్థూల దేశీయోత్పత్తి

15. సాధారణంగా జాతీయోత్పత్తి విలువ ఏ విలువ కంటే ఎక్కువగా ఉంటుంది?
జ. దేశీయోత్పత్తి విలువ

16. నికర జాతీయోత్పత్తిని మరో విధంగా?
జ. మార్కెట్ ధరల్లో జాతీయాదాయం అంటారు

17. నికర జాతీయాదాయాన్నే అర్థ శాస్త్ర పరిభాషలో ఏమంటారు?
జ. జాతీయాదాయం

18. నికర జాతీయాదాయం = స్థూల జాతీయోత్పత్తి – ?
జ. మూలధనం పెరుగుదల

19. నికర దేశీయోత్పత్తి = స్థూల దేశీయోత్పత్తి – ?
జ. మూలధనం తరుగుదల

20. వస్తూత్పత్తిలో యంత్రాలు, భవనాలు, యంత్ర పరికరాలను ఉత్పత్తి చేసే సంస్థలు అవిచ్ఛిన్నంగా ఉపయోగించడం వల్ల అవి తరుగుదలకు లోనవడమే?
జ. మూలధనం తరుగుదల

21. నికర జాతీయోత్పత్తిలో వేటిని కలపాలి?
జ. సబ్సిడీలు

22. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా జాతీయోత్పత్తికి, దేనికి మధ్య తేడా ఉంటుంది?
జ. నికర జాతీయోత్పత్తి

23. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా జాతీయాదాయం = నికర జాతీయోత్పత్తి + సబ్సిడీలు – ?
జ. పరోక్ష పన్నులు

24. ఉత్పత్తి కారకాల దృష్ట్యా నికర జాతీయోత్పత్తి అంటే?
జ. జాతీయ వ్యయం

25. ఓ సంవత్సర కాలంలో దేశంలోని వివిధ వ్యక్తులకు, సంస్థలకు లభించే ఆదాయం మొత్తమే?
జ. వ్యష్టి ఆదాయం

26. సాంఘిక భద్రతా, విరాళాలు, కార్పొరేటు పన్నులు, పంపిణీ కాని లాభాలు దేని నుంచి మినహాయించాలి?
జ. నికర జాతీయోత్పత్తి

27. వృద్ధాప్య పింఛనులు, నిరుద్యోగ భృతి, వడ్డీలు ఏ చెల్లింపులు?
జ. బదిలీ

28. వ్యష్టి ఆదాయం = జాతీయాదాయం – పంపిణీకాని సంస్థల లాభాలు + బదిలీ చెల్లింపులు – సాంఘిక భద్రతా విరాళాలు–?
జ. కార్పొరేటు పన్నులు

29. వ్యక్తుల వినియోగానికి అందుబాటులో ఉండే ఆదాయాన్ని ఏమంటారు?
జ. వ్యయార్హ ఆదాయం

30. వ్యష్టి ఆదాయం నుంచి ఏ పన్నులను తీసివేస్తే వ్యయార్హ ఆదాయం వస్తుంది?
జ. ప్రత్యక్ష పన్నులు

31. వ్యయార్హ ఆదాయం = వ్యష్టి ఆదాయం –?
జ. ప్రత్యక్ష పన్నులు

32. వ్యయార్హ ఆదాయం = వినియోగం + ?
జ. పొదుపు

33. జాతీయాదాయాన్ని దేనితో భాగిస్తే తలసరి ఆదాయం వస్తుంది?
జ. జనాభా

34. ఓ దేశ ప్రజల సగటు జీవన ప్రమాణాన్ని నిర్ణయించేది?
జ. తలసరి ఆదాయం

35. ప్రస్తుత ధరలతో లెక్కిస్తే వచ్చేది?
జ. నామమాత్రపు –స్థూల జాతీయోత్పత్తి

SAKSHI

36. వాస్తవ స్థూల జాతీయ ఉత్పత్తి, నామ మాత్రపు జాతీయోత్పత్తిని దేనితో భాగించవచ్చు?

జ. ధరల సూచిక

37. స్థూల జాతీయోత్పత్తి(GNP) ఎన్ని రకాలు?

జ. రెండు

38. స్థూల జాతీయోత్పత్తిలో మొదటిది మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి అయితే రెండోది?

జ. ఉత్పత్తి కారకాల దృష్ట్యా స్థూల జాతీయోత్పత్తి

39. నికర జాతీయోత్పత్తి ఎన్ని రకాలు?

జ. రెండు

40. నికర జాతీయోత్పత్తిలో మొదటిది మార్కెట్ ధరల్లో నికర జాతీయోత్పత్తి అయితే రెండోది?

జ. ఉత్పత్తి కారకాల దృష్ట్యా నికర జాతీయోత్పత్తి

41. స్థూల దేశీయోత్పత్తి(GDP) ఎన్ని రకాలు?

జ. రెండు

42. నికర దేశీయోత్పత్తి(NDP) ఎన్ని రకాలు?

జ. రెండు

43. నికర దేశీయోత్పత్తి(NDP) తెలుసుకొనుటకు దేని నుంచి తరుగుదల తీసివేయాలి?

జ. స్థూల దేశీయోత్పత్తి

44. స్థూల జాతీయోత్పత్తి నుంచి దేనిని తీసివేస్తే నికర జాతీయోత్పత్తి వస్తుంది?

జ. తరుగుదల

45. నికర దేశీయోత్పత్తిలో మొదటిది మార్కెట్ ధరల్లో నికరదేశీయోత్పత్తి అయితే రెండోది?

జ. ఉత్పత్తి కారకాల దృష్ట్యా నికర దేశీయోత్పత్తి

46. ప్రత్యక్షంగా మానవ కోరికలను సంతృప్తి పరిచే వస్తు సేవలపై చేసే ఖర్చునేమంటారు?

జ. వినియోగం

47. ఆదాయానికి, వినియోగానికి మధ్య సంబంధాన్ని ఏమంటారు?

జ. వినియోగ ఫలం

48. ఏ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ వ్యయం ఎక్కువగా ఉంటుంది?

జ. మిశ్రమ

49. ఏ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ వ్యయ పరిమాణం తక్కువగా ఉంటుంది?

జ. పెట్టుబడిదారీ

50. ప్రభుత్వం అనేక వస్తు సేవలపై ఖర్చు చేయడాన్నేమంటారు?

జ. ప్రభుత్వ వినియోగం

51. రహదారులు, విద్య, వైద్య, నీటి పారుదల సౌకర్యాలు వంటి అవస్థాపనా సౌకర్యాలు కల్పించేది?

జ. ప్రభుత్వం

52. Y= C + I + G + (X - M) ఈ సమీకరణంలో I, G లు దేని గురించి తెలుపుతాయి?

జ. I = జాతీయ పెట్టుబడి G = ప్రభుత్వ వ్యయం

53. మనదేశంలో జాతీయాదాయాన్ని మొట్ట మొదటిసారిగా మదింపు చేసినవారు?

జ. దాదాభాయి నౌరోజీ

54. ఉత్పత్తి కారకాలను చెల్లించే ప్రతిఫలాలను ఏమంటారు?

జ. పంపిణీ

55. లాభాలు ఏ ఉత్పత్తి కారకానికి వచ్చే ప్రతిఫలం?

జ. వ్యవస్థాపన

56. వస్తువు ఉత్పత్తి చేయడానికి దోహదపడేవి?

జ. ఉత్పత్తి కారకాలు

57. జాతీయాదాయం అంటే?

జ. దేశ సంవత్సర ఆదాయం

58. చిన్న పరిశ్రమలు ఉత్పత్తి చేసేవి?

జ. బ్యాగులు

59. డాక్టర్లచే వైద్యసేవలు పొందేవారు?

జ. రోగులు

60. వ్యవసాయదారులు ఉత్పత్తి చేసేవి?

జ. ఆహార ధాన్యాలు, నూనె గింజలు, పండ్లు

61. దేశంలోని ప్రజలందరూ కనీస అవసరాలను పొంది మంచి జీవితాన్ని గడపడాన్నేమంటారు?

జ. జీవన ప్రమాణం

SAKSHI

62. కనీస అవసరాలతోబాటు విద్య, వైద్యం, ఉద్యోగం అందుబాటులో ఉండడాన్నేమంటారు?

జ. మంచి జీవన ప్రమాణం

63. ఏ కుటుంబాల్లో జీవన ప్రమాణం అల్పస్థాయిలో ఉంటుంది?

జ. పేద

64. తలసరి ఆదాయం దేనిని సూచిస్తుంది?

జ. ఓ దేశ ప్రజల సగటు జీవన ప్రమాణం

65. మెరుగైన ఆరోగ్యం, విద్య, గృహవసతి, నాణ్యమైన పర్యావరణం మొదలైనవి దేనిని నిర్ణయిస్తాయి?

జ. జీవన ప్రమాణం

66. జీవన ప్రమాణాలు కొలవడంలో ప్రజల పేదరిక స్థాయి మాత్రమే కాకుండా వారి శక్తి సామర్థ్యాలు నైపుణ్యాలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్న ఆర్థిక వేత్త?

జ. అమర్త్యసేన్

67. ధనిక వర్గాల వారి ఆదాయాల కంటే పేదవారి ఆదాయాలు తక్కువగా ఉండటమే?

జ. ఆర్థిక అసమానతలు

68. నిరుద్యోగం, ప్రాంతీయ అసమానతలు, ప్రభుత్వ విధానాలు, విద్య శిక్షణ నైపుణ్యాలతో ఉన్న వైయుక్తిక వ్యత్యాసాలు దేనికి కారణాలుగా చెప్పొచ్చు?

జ. ఆదాయ అసమానతలు

69. ఉద్యోగావకాశాల కల్పన, ఆదాయ సంపదల పునఃపంపిణీ, ఆరోగ్య పరిరక్షణ, పేదరిక రేఖకు దిగువనున్న వారికి సహాయం అందించుట ద్వారా దేనిని తగ్గించొచ్చును?

జ. ఆదాయ అసమానతలు

70. పేదరికాన్ని కొలవడానికి ఏ భావనను ఉపయోగిస్తారు?

జ. పేదరిక గీత

71. పేదరిక రేఖను ఏమని పిలుస్తారు?

జ. దారిద్ర్య రేఖ

72. కనీస వ్యయాన్ని కూడా చేయలేని స్థితినే ఏమంటారు?

జ. పేదరికం

73. పేదరిక రేఖకు దిగువనున్న ఆదాయవర్గాల వారందరినీ ఏమంటారు?

జ. పేదవారు

74. పేదరిక రేఖకు ఎగువన ఉన్న ఆదాయవర్గాల వారందరినీ ఏమంటారు?

జ. ధనికులు